
www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 4 జనవరి 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు






వైసిపిలో ప్రకంపనలు..!

వైసిపిలో ప్రకంపనలు మొదలయ్యాయి. పార్టీ, ప్రభుత్వ తీరుపై ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంఎల్ఎలను సర్దుబాటుచేసుకోవాల్సిన పార్టీ దూకుడుగా వ్యవహరిస్తుంది. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని పిలిచి 45 నిమిషాలు మాట్లాడి సమస్యలు పరిష్కరించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డిని పక్కకు నెట్టేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. కొద్ది రోజులుగా పార్టీ, ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్న ఆయనతో చర్చించకుండా వెంకటగిరి వైసిపి ఇన్‌ఛార్జ్‌గా మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి కుమారుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని నియమించారు. మంగళవారం మళ్లీ ఆనం రామనారాయణరెడ్డి వివాదస్పద వ్యాఖ్యలు చేస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో జిల్లాలో రాజకీయ పరిణామాలు వేగంగా జరగనున్నాయి. " టిడిపి వైపు ఆనం అడుగులు " పేరుతో ప్రజాశక్తిలో కథనం వచ్చింది. ఇలాగే సాగితే ఆనం అతిత్వరలో నిర్ణయం ప్రకటించే అవకాశాలున్నాయి.

- వెంకటగిరి ఇన్‌ఛార్జ్‌గా 'నేదురుమల్లి '
- మళ్లీ 'ఆనం' ఆవేదన
- 'ఆనం'ను పక్కన పెడుతోన్న వైసిపి



సిఎం జగన్‌తో రాంకుమార్‌రెడ్డి (ఫైల్)

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపిలో రాజకీయాలు వేగంగా సాగుతున్నాయి. వైసిపి, ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో వ్యతిరేకత కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో సీనియర్ రాజకీయ నేతలు పార్టీలు మారేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. టిడిపికి అభ్యర్థులు లేరని ఇటీవల వరకు ప్రచారం సాగింది. ఇప్పుడు ఎన్ఆర్ఐలు, బడా వ్యాపారవేత్తలు టికెట్స్ కోసం క్యూ కడుతున్నారు. పార్టీలోని నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంచిగా ఉండి, సేవచేయడానికి ఎవరు వచ్చినా తాను ఆహ్వానిస్తానని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ప్రభుత్వ విధానాలపట్ల నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి ఆవేదన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. వీరిద్దరు పార్టీ మారుతారని కొంత కాలంగా ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని తన వద్దకు పిలిపించుకున్నారు. 20 నిమిషాలు ఏకాంతంగా మాట్లాడారు. మరో 25 నిమిషాలు నేతలతో మాట్లాడారు. కోటంరెడ్డి సమస్యలు, రాజకీయ పరిస్థితులు, అన్ని విషయాలు చర్చించి ఆయనకు భరోసా ఇచ్చినట్లు తెలిసింది. ఆయనకు టికెట్ విషయంలో ధైర్యం చెప్పినట్లు సమాచారం. కోటంరెడ్డి మరింత ఉత్సాహంగా పనిచేస్తారని ఆపార్టీ నేతలంటున్నారు. గత కొంత కాలంగా పార్టీ, ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, ఆవేదన వ్యక్తం చేస్తున్న వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డిని మాత్రం పార్టీ పట్టించుకోలేదు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆయనను వదిలించుకునే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. వైసిపి అధిష్టానం వద్ద ఉన్న నివేదక ప్రకారం పిలిచి మాట్లాడినా ఆనం ఆగే పరిస్థితి లేదని తెలుస్తోంది. ఇలాంటి సమయంలో వెంకట గిరిలో దిద్దుపాటు కార్యాక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆనంను ఏమాత్రమూ పట్టించు కోకుండా వైసిపి కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. మంగళవారం మళ్లీ ఆనం రామనారాయరెడ్డి వివాదస్పద వ్యాఖ్యలు చేసి, ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రోడ్డు వేయడంలేదని, కాంట్రాక్టర్లు పనులు చేయడానికి ముందుకురావడం లేదని, ముందస్తు ఎన్నికలు జరిగితే అందరూ ఇంటికి వెళతారని చెప్పడంతో ఆపార్టీలో వివాదం మరింత ముదిరింది.

వెంకటగిరి ఇన్‌ఛార్జ్‌గా ' నేదురుమల్లి'..!

మాజీ ముఖ్యమంత్రి ఎన్. జనార్ధన్‌రెడ్డి కుమారుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని వైసిపి అధిష్టానం వెంకటగిరి ఇన్‌ఛార్జ్‌గా నియమించింది. మంగళవారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆయనకు బాధ్యతలు అప్పగించారు ఆనంను పిలిచి మాట్లాడినా అది ఆపార్టీకి పెద్దగా ఉపయోగంలేదని ఆపార్టీ నేతలంటున్నారు. రామ్‌కుమార్‌రెడ్డికి స్థానికంగా పెద్దగా బలం లేదని, పార్టీనేతలు, కార్యకర్తలను కలుపుకు పోవడంలోనూ ఆయన నిర్లక్ష్యంగా ఉంటారని చెబుతున్నారు. మరో కొత్త వ్యక్తిగా నియమించి ఉంటే పార్టీ పరిస్థితి బాగుండేదని ఆపార్టీనే తలంటున్నారు. జనార్ధన్‌రెడ్డి చొరవ, బాధ్యతలు తన పిల్లలకు రాలేదని, ఇక్కడ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఇన్‌ఛార్జ్ అంటే 2024లో అభ్యర్థి ఆయనే ఉండే అవకాశాలుంటాయని తెలుస్తోంది. ఇదే జరిగితే టిడిపి అభ్యర్థి ఎవరైనా విజయం సులువుగా ఉంటుందని వైసిపి నేతలంటున్నారు.

"ఆనం" కుటుంబం దారెటు..?

" ఆనం' కుటుంబం రాజకీయాల్లో ఒక్కటిగా ఉండేది. నలుగురు అన్నదమ్ములు ఆనం వివేకానందరెడ్డి, ఆనం రామ నారాయణరెడ్డి, ఆనం జయకుమార్‌రెడ్డి, ఆనం విజయకుమార్‌రెడ్డి ఎక్కడున్నా గత కొద్ది రోజుల వరకు ఒక్కటిగా ఉండేది. కాంగ్రెస్‌పార్టీ తరువాత కుటుంబంలో వచ్చిన వివాదాలు కారణంగా ఆనం జయకుమార్‌రెడ్డి టిడిపిలో చేరారు. అటు తరువాత కుటుంబం మాట్లాడుకొని వివేకానందరెడ్డి, రామ నారాయణరెడ్డి, టిడిపిలో చేరారు. మళ్లీ రామనారాయణరెడ్డి గత ఎన్నికల్లో వైసిపి తరపున పోటీ చేశారు. వివేకా నందరెడ్డి మరణం అనంతం రామనారాయణరెడ్డి, విజయ కుమార్‌రెడ్డి వైసిపిలో ఉండగా, జయకుమార్‌రెడ్డి టిడిపిలో ఉన్నారు. వైసిపి రామనారాయణరెడ్డిని పక్కన పెడితే జెడ్‌పి ఛైర్మన్‌గా ఉన్న ఆనం అరుణమ్మ, విజయ కుమార్‌రెడ్డిలు అక్కడే ఉంటారా అందరూ కలిసి టిడిపిలో చేరుతారా? అనే చర్చసాగుతోంది. ఏదే మైనా కొద్ది రోజుల్లో ఆనం కుటుంబం రాజకీయ భవిష్యత్తు తేలనుంది.

గ్రూప్-1 పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి-నెల్లూరు జిల్లాలో ఈ నెల 8వ తేదీన జరగనున్న గ్రూప్-1 పరీక్షలు సజావుగా జరిగేలా అవసరమైన ముందస్తు ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, లైజనింగ్ అధికార్లను, చీఫ్ సూపరి ంటెండెంట్లను ఆదేశించారు. మంగళ వారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో గ్రూప్-1 పరీక్ష ముందస్తు ఏర్పాట్లపై జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ తో కలిసి సంబంధిత లైజనింగ్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లతో సమావేశం నిర్వహించి పలు సూచనలు జారీచేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. నుడా వైస్ చైర్మన్ టి బాపిరెడ్డి, డి.ఆర్.డి.ఎ., డ్వామా, హౌసింగ్ పి.డి.లు సాంబశివారెడ్డి, వెంకట రావు, నాగరాజు, జడ్పీ సీఈఓ చిరంజీవి, విద్య శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ సుబ్బా రావు, ఐసిడిఎస్ పిడి సౌజన్య, ఐటిడిఎ పిఓ మందా రాణి, సెట్నెల్ సి.ఈ.ఓ పుల్లయ్య, డి.ఎస్.ఓ సుధాకర్ రావు,జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి కనక దుర్గా భవాని, చీఫ్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.



డ్రైవర్ల నిరవధిక దీక్షలకు మద్దతు

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద చెత్త తరలించే వాహన డ్రైవర్లు తమ న్యాయ మైన సమస్య ప్రభుత్వ పరిష్కరించాలంటూ చేస్తున్న నిరవధిక దీక్షలు మంగళ వారం నాటికి 6వ రోజుకు చేరాయి. ఈ దీక్షలకు సిఐటియు నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. దీక్షా శిబిరం వద్దకు వచ్చిన నగర, రూరల్ సిఐటియు నాయకులు బత్తల క్రిష్ణయ్య, పి.సూర్యనారాయణ మాట్లాడుతూ 5 నెలల వేతన బకాయిలు చెల్లించాలంటూ గడచిన 6 రోజుల నుండి కార్పోరేషన్ కార్యాలయం ఎదుట వాహన డ్రైవర్లు నిరవధిక దీక్షలు చేస్తుంటే అధికారులు పట్టించుకోకుండా వ్యవహరించడం దారుణమన్నారు. ఇప్పటికైనా నగర పాలక సంస్థ కమిషనర్, అధికారులు స్పందించి వేతన సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సమస్య పరిష్కరించని యెడల సిఐటియు అన్ని కార్మిక ,ప్రజా సంఘాలతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుందని హెచ్చరించారు. ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎస్ డి .రఫీ అహ్మద్ ఆవాజ్ రూరల్ కార్యదర్శి ఎస్ డి. మీ రా, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.కె . గౌస్ పీర్ లు కార్మికుల చేస్తున్న దీక్ష దగ్గరకొచ్చి మద్దతు తెలిపారు. దీక్షల్లో చెరుకూరు వెంకటేశ్వర్లు, పవన్ ,రవి, ప్రేమ సాగర్ ,అశోక్, వెంకటేష్, రియాజ్, రిజ్వాన్ పాల్గొన్నారు.



దళితులపై దాడులు అమానుషం

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్



తేజను పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : గ్రామాల్లో తమ ఆధిపత్యం కోసం అగ్రవర్ణాలకు చెందిన వారు దళితులపై దాడులకు పాల్పడటం అమానుష చర్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. ఇటువంటి దాడులను అరికట్టడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. జనవరి 1వ తేదీన దగదర్తి మండలం ఉలవపాళ్ల హైవే పై ఐఒసి పెట్రోల్ బంకులో పనిచేస్తున్న గోచిపాతల తేజపై అదే మండలంలోని బాడుగులపాడు ఎంపిటిసి, వైసిపి నాయకులు మహేష్ నాయుడు తన ట్రాక్టర్‌కు డీజల్ అప్పు పోయే లేదన్న కారణంతో తన అనుచరులతో వచ్చి ఆ యువకుడిపై దాడి చేసిన సంఘటన తెలిసిందే. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి జిజిహెచ్‌లో చికిత్సలు పొందుతున్న బాధితుడిని సిపిఎం, కెవిపిఎస్ , ప్రజా సంఘాల నాయకులు మంగళవారం పరా మర్శించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ చదువకుంటూ తన కుటుంబ ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు పెట్రోల్ బంకులో.తేజా పనిచేస్తున్నాడన్నారు. అప్పుకు డీజిల్ పోయలేదన్న ఆక్రోశంతో విచక్షణా రహితంగా కర్రలతో దాడి చేయడం, కులం పేరుతో దూషించడం దారుణమన్నారు. జిల్లాలో దళితులపై దాడులు తీవ్ర మయ్యాయని దళితులపై దాడులు చేసిన వారిని కఠిన శిక్షలు విధించే విధంగా చర్యలు తీసుకోవడంలో పోలీసు శాఖ వైఫల్యం చెందుతుందన్నారు. ఇప్పటికైనా పోలీసు శాఖ స్పందించి నిందితులను కఠినంగా శిక్షించి జిల్లాలో దళితులపై దాడులు జరగకుండా జిల్లా యంత్రాంగం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తేజ విషయంలో కావలి డిఎస్‌పి న్యాయ పరంగా విచారణ జరిపి నింది తులపై అట్రాసిటీ కేసు హత్యాయత్నం కేసు నమోదు చేయాలని కోరారు. సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జొన్నలగడ్డ వెంకమరాజు , ఎంపుల్లయ్య, సిఐటియు నాయకులు ఆర్ నగేష్, ఐలు నాయకులు విద్యాచరణ్, ఎంఆర్‌పిఎస్ నాయకులు మంచు తిరపతయ్య, ఎం ఎస్ పి నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు, చేవూరు కిరణ్, గేరా జానకి పాల్గొన్నారు.

బాలికల విద్యకు పెద్దపీట

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రతి బాలిక చదువుకోవాలన్న సంకల్పంతో పాటు వారి ప్రాథమిక హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ప్రతి బాలిక సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులతో పాటు ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు వెళ్లాలని జాయింట్ కలెక్టర్ అర్. కూర్మనాథ్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా సమగ్ర శిక్ష, స్త్రీ శిశు సంక్షేమ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన " సబల " కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి, జడ్పీ సీఈఓ చిరంజీవి, విద్య శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు, సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, ఐసిడిఎస్ పిడి సౌజన్య, ఐటిడిఎ పిఓ మందా రాణి, తదితరులతో కలసి జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి మాట్లాడారు. విద్య శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు, జడ్పీ సీఈఓ చిరంజీవి, సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పెంచలయ్య, ఐసిడిఎస్ పిడి సౌజన్య, ఐటిడిఎ పిఓ మందా రాణి, ఆర్.ఐ.ఓ రామారావు మాట్లాడారు.

సచివాలయ సిబ్బంది పని మెరుగుపడాలి



ప్రజాశక్తి -కందుకూరు :క్షేత్రస్థాయిలో సచివాలయ సిబ్బంది పరిశీలన చేయాలని వ్యవసాయ శాఖలో సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి తెలిపారు. మండలం కోవూరు గ్రామ సచివాలయం పరిధిలో అంబేద్కర్ కాలనీలో ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఉదయం 9 గంటల నుండి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. కోవూరు పంచాయతీ సర్పంచ్ ఆవులు మాధవరావు, ఎంపీపీ ఇంటూరి సుశీల, జడ్పిటిసి తొట్టెంపూడి అనసూర్య, ఎంపీటీసీ సభ్యులు సుందరావు, తాసీల్దారు డి సీతారామయ్య, ఎండిఓ పి విజయ శేఖర్ ,సర్పంచ్‌లు వీరమల్లి శ్రీను, జి బ్రహ్మయ్య ,కుమ్మరి బ్రహ్మయ్య, వైసీపీ నాయకులు గంగవరం వెంకట్రావు, ఇంటూరి హరిబాబు, తోకల కొండయ్య ,సూరం వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ప్రతి పేద విద్యార్థి ఉన్నత విద్యను అవలంభించాలన్నదే తన ఆకాంక్ష అని ప్రముఖ పారిశ్రామిక వేత్త, విద్యాదాత నాయుడు ఆది కేశవుల రెడ్డి ఆకాంక్షించారు. నాయుడు దశరథరామిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని తోటపల్లిగూడూరులోని శ్రీసిద్ధవరపు నారాయణ రెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్, ఎన్.డి.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు నాయుడు నాగేశ్వరమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్లేట్లు, పరీక్ష ప్యాడ్ లు అందజేశారు. ఆధికేశవుల రెడ్డి మాట్లాడారు. ప్రధానో పాధ్యాయులు షేక్. రియాజ్ అహమ్మద్, ప్రిన్సిపాల్ ధనుంజయ్ కుమార్, నాయుడు ఉన్నారు.

వికలాంగులకు అండగా ప్రభుత్వం : కాకాణి

వెంకటాచలం :విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కనుపూరు బిట్-2 లోని విభిన్న ప్రతిభావంతుల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ (కాంపోజిట్ రీజనల్ సెంటర్) 7వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళాను మంత్రి ప్రారంభించారు. మంత్రి దివ్యాంగులకు ఉద్యోగ ధ్రువీకరణ పత్రాలు, మోటారు వాహనాలను అందించారు. సికింద్రాబాద్ ఎన్ఐఈపిఐడి డైరెక్టర్ బివి రామ్ కుమార్, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడి నాగరాజు కుమారి, కాంపోజిట్ రీజనల్ సెంటర్ డైరెక్టర్ రాజ్ మణిపాల్, కోఆర్డినేటర్ మారుతి కష్ణ, ఏవో ప్రదీప్, రిహాబిలిటేషన్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

గళమెత్తిన ఎంపిటిసిలు

ప్రజాశక్తి -ఉలవపాడు :మండల సర్వసభ్య సమావేశం జరుగుతున్న తీరుపై మండల ప్రాదేశిక సభ్యులు సయ్యద్ ఫజుల్, రాధామాధవి, ఫెయిజునీ యంపిడి పై గళమేతారు. మంగళవారంఉలవపాడు మండలపరిషత్ కార్యక్రమంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు ప్రతి సమావేశంలో రాని అధికారులు పై ఏమి చర్యలు తీసుకున్నారని తాము ప్రశ్నలు వేడయం, మీరు నోట్ చేయడం.. షరామామూలుగా జరుగుతుందని, మళ్లీ ముడు నెలల తర్వాత సమావేశం జరిగితే ఏమి చర్యలు ఉండటం లేదని సభ్యులు తెలిపారు. తహశీల్దార్ యస్ కె యండి హుస్సేన్ ,జిల్లా ప్రాదేశిక సభ్యులు అరుణ, యంపిపి మస్తానమ్మ ,పిఆర్ ఏఇ కోటేశ్వరరావు, రసూల్ భాష ,డాక్టర్ కె శ్రీనివాసరావు, సిడిపిఓ విజయమ్మ ,ఏఇ.నరసింహరావు పాల్గొన్నారు.

బహుమతులు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని విశ్వసాయి కళాశాలలో గత ఏడాది డిసెంబరు 29వ తేదిన ఎస్ఎఫ్ఐ రూరల్ కమిటీ నిర్వహించిన ముగ్గుల పోటీలల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. మంగళవారం నిర్వహించిన ముఖ్యఅతిదులుగా డివైఎఫ్ఐ, ఐద్వా సంఘాల నాయకులు హాజరైయ్యారు. డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా సంఘాల నాయకులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. డివైఎఫ్ఐ రూరల్ కార్యదర్శి కంటే కోటేశ్వర రావు , డివైఎఫ్ఐ కోశాధికారి దుబ్బుగుంట శ్రీనివాసులు, డివైఎఫ్ఐ ఉపాధ్యక్షుడు సతీష్ , ఎస్ఎఫ్ఐ రూరల్ కార్యదర్శి సంతోష్ కుమార్ ,ఎస్ఎఫ్ఐ రూరల్ సహాయ కార్యదర్శి సిసింద్రీ ,ఎస్ఎఫ్ఐ రూరల్ కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.

సిఐటియు రాష్ట్ర మహాసభల్లో జిల్లా ప్రతినిధులు



సిఐటియు రాష్ట్ర మహాసభల్లో మాట్లాడుతున్న సిఐటియు నెల్లూరు జిల్లా కార్యదర్శి రెహానాబేగం



గ్రూప్ చర్చల్లో పాల్గొన్న నెల్లూరు జిల్లా ప్రతినిధులు



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి పెంచల నర్సయ్య

పింఛన్ల తొలగింపు సరికాదు

ప్రజాశక్తి -కందుకూరు:రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లను పెంపు పేరుతో పాత పింఛన్లను వివిధ కారణాలు చూపుతూ తొలగించడం సరికాదని సిపిఐ కందుకూరు నియోజకవర్గం కార్యదర్శి బి సురేష్ బాబు తెలిపారు. మంగళవారం ఇక్కడ జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎఐటియుసి నియోజక వర్గ కార్యదర్శి వై. ఆనందమోహన్, కే మురళి, సిపిఐ నాయకులు ద్రోణాదుల ఆదినారాయణ, ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు చేకూరి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ట్యాబ్‌లు పంపిణీ

నెల్లూరు :రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సారథ్యంలో, వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టువంటి వి.పి.ఆర్ విద్య (ఇంగ్లీషు మీడియాం) పాఠశాలలో మంగళవారం 8 వ తరగతి విద్యార్థులకు కు ప్రభుత్వం ట్యాబ్ లను పంపిణీ చేశారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి,అధ్యక్షురాలు, స్థానిక సలహా కమిటీ, ఎస్వి దేవస్థానం , న్యూఢిల్లీకి చెందిన ఉత్తర భారత దేశ తిరుమల తిరుపతి దేవస్థానాలకు చెందిన ప్రతినిధులు పాల్గొని విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేశారు. ఫౌండేషన్ సి.ఈ.ఓ, వి.టి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నెల్లూరులో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :మండలంలోని శాఖవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ఎనిమిదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డిఎస్‌కెవి ప్రసాదరావు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ఉపయోగించుకొని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలన్నారు. అనంతరం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. వివిపాలెం సొసైటీ అధ్యక్షులు వడ్లమూడి రమేష్‌బాబు, ఎంపిటిసి జయమ్మ, మాజీ ఎఎంసి డైరెక్టర్ వడ్లమూడి నరసయ్య, సర్పంచ్ గడ్డం భవాని, ఎస్ఎంసి చైర్మన్ డి చినమాల్యాద్రి, నవులూరి హజరత్తయ్య ఉన్నారు.

పారిశుధ్య నిర్వహణపై అవగాహన

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు పురపాలక సంఘ పరిధిలో ఘన వ్యర్థాల నిర్వహణ 2016ను అనుసరించి పట్టణంలో పారిశుధ్య నిర్వహణను అమలు చేసేందుకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు కమిషనర్ ఎస్ మనోహర్ తెలిపారు. మున్సిపల్ కార్యలయంలో మంగళవారం పారిశుధ్యం నిర్వహణపై సమీక్ష జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ ఇంటింటికి చెత్త సేకరణ, తడి, పొడి చెత్తను వేరుచే యుట, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగం నిషేధము అమలు వంటి వివిధ కార్యక్రమాల ద్వారా పట్టణంలో పురపాలక సంఘం వారు పూర్తిస్థాయిలో పారి శుధ్య నిర్వహణను సచివాలయ సిబ్బంది, పారిశుధ్య సిబ్బందిచే నిర్వహి స్తున్నామన్నారు.

డైరీ ఆవిష్కరణ

నెల్లూరు :జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ల్యాబ్ టెక్నిషియన్ అసోసియేషన్ 2023 సంవత్సరం డైరీ ఆవిషరణ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు డిటిసిఓ డాక్టర్ వెంకట ప్రసాద్, జిల్లా మలేరియా విభాగం ఇన్‌ఛార్జి అధికారి డాక్టర్ బ్రిజిత, ల్యాబ్ టెక్నిషియన్ సురేష్ పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ



ప్రజాశక్తి -కందుకూరు :చెప్పింది చెప్పినట్లు చేసే వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి చెప్పారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద మంగళవారం కొత్తగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. మహీధర్ రెడ్డి మాట్లాడుతూ పింఛన్లు తీసివేశారని, అబద్ధపు ప్రచారం ప్రతిపక్షాలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి పెన్షన్ల పరిశీలన కార్యక్రమం జరుగుతుందని అంతే తప్ప తీసివేయడం అంటూ ఏమీ ఉండదన్నారు. పెన్షన్లు తీసివేసుంటే గతము కంటే కందుకూరు మండలంలో అదనంగా ఎందుకు పెన్షన్లు పెరిగాయని ఆయన చెప్పారు. నూతనంగా మంజూరైన కందుకూరు రూరల్ మండలం తో పాటు పట్టణంలోని పెన్షన్ దారులకు మహీధర్ రెడ్డి పెన్షన్ అందజేశారు. వైసిపి నియోజకవర్గ పరిశీలకులు కనకారావు మాదిగ, తహశీల్దార్ డి సీతారామయ్య, ఎంపిడిఓ పి విజయ శేఖర్ ,మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ ,సర్పంచ్‌లు ఆవుల మాధవరావు, కుమ్మర బ్రహ్మయ్య ,వీరమల్లి శ్రీను, వైసిపి నాయకులు గంగవరపు వెంకట్రావు పాల్గొన్నారు.

సభ్యుల ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాలి : జెడ్‌పిటిసి



మాట్లాడుతున్న ఇంటూరి భారతి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు అడిగే ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాలని జడ్పీటిసి ఇంటూరి భారతి పేర్కొన్నారు. ఎంపిటిసిలు, సర్పంచులు సమావేశాల్లో అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నారని, వాటన్నింటిని అధికారులు మళ్లీ వచ్చే సమావేశం నాటికి పరిష్కరించాలన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం సమావేశపు హాలునందు ఎంపిపి పొనుగోటి మౌనిక అధ్యక్షతన మంగళవారం మధ్యాహ్నం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జడ్పీటిసి మాట్లాడారు. పంచాయతి స్థాయిలో పరిష్కరించదగిన సమస్యలను ప్రజాప్రతినిధులే పరిష్కరించాలన్నారు. ఇంకా పంచాయతీల ఆదాయం పెంచుకునేందుకు ఇంటి పన్నులు వసూలుపై దృష్టి సారించాలన్నారు. అయ్యవారిపల్లె సర్పంచ్ దేగా వెంకటేశ్వర్లు ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టం జరిగిందని, నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారన్నారు. ఉపాధి హామీ పథకంలో ఈ ఏడాది 3.40 లక్షల పనిదినాలు కల్పించామని, రూ. 6 కోట్లుకు పైగా కూలీలకు వేతనాల రూపంలో చెల్లించినట్లు ఎపిఓ షేక్ సమీర్‌బాషా తెలిపారు. అయ్యవారిపల్లెలో ఎనర్జీ అసిస్టెంట్ బాధ్యతగా పని చేయడం లేదని, అతనిపై చర్యలు తీసుకోవాలని సభ దృష్టికి ఆ గ్రామ సర్పంచ్ దేగా వెంకటేశ్వర్లు తెలిపారు. వీధిలైట్లు వెలగడం లేదని పోకూరు ఎంపిటిసి నూకతోటి విజయలక్ష్మి తెలిపారు. వ్యక్తిగత పశుబీమా పథకం అమలులోకి వస్తుందని, రైతులు 20 శాతం, ప్రభుత్వం 80 శాతం చొప్పున భరించి బీమా చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ ఎడి కెవి బ్రహ్మయ్య పేర్కొన్నారు. ఇంకా పలుశాఖలపై చర్చ జరిగింది. రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, రోడ్డు మీదకు వెళ్లే ప్రమాదాలు సంభవించే పరిస్థితి ఉందని, ఈ విషయమై అధికారులు సమాధానం చెప్పాలని పోలినేనిపాలెం ఎంపిటిసి చింతలపూడి రవీంద్ర అధికారులను ప్రశ్నించారు. ఎంపిడిఓ షేక్ రఫీక్‌అహ్మద్, తహశిల్దార్ కెవిబిటి సుందరమ్మ, సిడిపిఓ మాధవిలత, అధికారులు, పోలినేనిపాలెం ఎంపిటిసి చింతలపూడి రవీంద్ర, సర్పంచులు ఇరపని సతీష్, దార్ల కోటేశ్వరమ్మ, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

ఓర్వలేకనే ఆంక్షలు : ఇంటూరి

ప్రజాశక్తి -కందుకూరు :చంద్రబాబు నాయుడు సభలకు వస్తున్న జన సునామిని, నారా లోకేష్ బాబు యువ గళం పాదయాత్రకు లభించబోయే జనాదరణను ముందుగానే ఊహించి ఓర్వలేక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జడిసిపోయి రోడ్లమీద బహిరంగ సభలకు, ర్యాలీలకు నిషేధిస్తూ జిఒ తీసుకురావటం అప్రజాస్వామికం కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ నిరంకుశ విధానాలపై బాదుడే బాదుడు, ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాల ద్వారా ప్రజల తరపున చంద్రబాబు నాయుడు పోరాడుతున్నారన్నారు. వైసిపికి రాబోయే ఎన్నికలలో గట్టిగా బుద్ధి చెబుతారన్నారు.

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి

ప్రజాశక్తి -కందుకూరు : గుడ్లూరు మండల పరిధిలోని చెమిడిడిదిపాడు బస్ షెల్టర్ దగ్గర డిసెంబర్ 7వ తేదీన జరిగిన ద్విచక్ర వాహనాల యాక్సిడెంట్లో మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్న గోచిపాతల నానికి న్యాయం చేయాలని, ప్రమాదానికి కారకులైన రాళ్లపాడు గ్రామానికి చెందిన ఆలూరి మదన్ మోహన్ , మహేష్ లను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే డిమాండ్ చేశారు. మంగళవారం గుడ్లూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ప్రసాద్ రెడ్డిని కలిసిన మోషే బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఎస్.ఐ ని కలిసిన వారిలో గుడ్లూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు , గుడ్లూరు మండలం మాజీ జడ్పీటీసీ అక్కిలగుంట ప్రకాశం , బి.సి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మద్దసాని కష్ణ , గుడ్లూరు మాజీ సర్పంచ్ మేకపోతుల రాఘవులు ఉన్నారు.

కానిస్టేబుల్‌కు తీవ్రగాయాలు

ప్రజాశక్తి -గుడ్లూరు :గుడ్లూరు సినిమా హాల్ సెంటర్ దగ్గర రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న డి వెంకటేశ్వర్లు అనే కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. కానిస్టేబుల్‌కు కాలు విరిగిపోవడంతో కావలి ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం నెల్లూరు ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్ల పోలీసులు తెలిపారు.

ర్యాలీలు, సభలు నిషేధం

వైసిపి కుట్రలో భాగమే :సోమిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్రంలో టిడిపి నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి వస్తున్న ఆదరాభిమాన్ని చూసి ఓర్వలేని వైసిపి ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని, అందులో భాగంగానే ర్యాలీలు, సభలు నిషేదిస్తు నిర్ణయం తీసుకుందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి కార్యక్రమాలకు వస్తున్న స్పందనను చూసి వైసిపి జీర్ణించుకోలేకపోయిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీ ప్రభుత్వం కొత్త రూల్ అమలులోకి తీసుకొచ్చిందన్నారు. రోడ్లపై ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు, సభలు నిర్వహించకూడదని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు.

మహిళా

ఉపాధ్యాయులకు సన్మానం

నెల్లూరు :కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెహ్రూ యువ కేంద్ర డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ డాక్టర్ ఆకుల మహేందర్ రెడ్డి విచ్చేసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పుష్పాంజలి అర్పించారు. ఉపాధ్యాయులు హరీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు నివాళి

కందుకూరు :కందుకూరు నియోజవర్గ టిడిపి కార్యాలయంలో సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని మంగళవారం నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరావు, ఇతర నాయకులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నియోజకవర్గ రైతు అధ్యక్షులు నాదెళ్ల వెంకట సుబ్బారావు తదితరులు ఉన్నారు.

వైసిపి కార్యాలయంలో.. వైసిపి కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.వైసిపి పట్టణ అధ్యక్షులు ఎస్.కె. రఫీ, జనార్ధన స్వామి దేవాలయం చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం, న్యాయవాది ముప్పవరపు కిషోర్ ఉన్నారు.

తోటపల్లిగూడూరు :వ ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిభాయి పూలే జయంతి వేడుకల జరిగాయి. సౌత్ ఆము లూరులోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు షేక్. అహ్మద్ బాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు జరిగాయి.

వెంకటాచలం : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకను మంగళవారం ఘనంగా నిర్వహించారు. రిజిస్ట్రార్ పి రామచంద్ర రెడ్డి మాట్లాడారు.

ఉలవపాడు : సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఉలవపాడు మండల పరిషత్ ఆదర్శ పాఠశాలలో సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉలవపాడు గ్రామసర్పంచ్ మానికల.నాగలక్ష్మి పూలమాల వేసి జోహార్లు అర్పించారు.



పూలే దంపతుల విగ్రహాలకు నివాళి అర్పించి మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అలూరు

సిఐటియు, అంగన్‌వాడీ యూని యన్ ఉలవపాడు ప్రాజెక్టు అధ్యక్షురాలు సిహెచ్. ఇందిరావతి మాట్లాడారు. జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన సావిత్రి బాయి పూలే జయంతిని నిర్వహించారు. ప్రిన్సిపాల్ లక్ష్మీ సుధారాణి మాట్లాడారు.

నెల్లూరు :బహుజన టీచర్స్ అసోసియేషన్ నగర శాఖ ఆధ్వర్యంలో నిజమైన చదువుల తల్లి సంఘసంస్కర్త భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే 192 వ జన్మదినోత్సవ వేడుకలు డిఈఓ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.

భూ హక్కు పత్రాలు అందజేత

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల కేంద్రంలో 16వ సచివాలయల పరిధిలో నూతనంగా మంజూరైన 256 పింఛన్లు, జగనన్న భూ హక్కు భూరక్ష పథకం కింద లబ్ధిదారులకు హక్కు పత్రాలను మంగళవారం ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెవెన్యూ సమస్యలను పరిష్కరించే దిశగా భూముల రీసర్వే కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు హక్కుపత్రాలను అందజేస్తున్నారన్నారు. వీటి ద్వారా గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు తగ్గు ముఖం పడుతాయని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామిలలో భాగంగా పింఛను నగదును రూ.2500 నుండి రూ.2750లు పెంచి అందజేస్తున్నారని, ముఖ్యమంత్రి తాను ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. అవినీతి రహిత పాలన అందిస్తూ కుల, మత, పార్టీలతో సంబంధం లేకుండా అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల జెడ్‌పిటిసి రాపూరు వెంకటసుబ్బారెడ్డి, ఎంపిపి సంపూర్ణమ్మ, తహశీల్దార్ రమణారావు, ఎంపిడిఒ మధుసూదన్ రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు ఆస్తులు పంచిన చరిత్ర నల్లపరెడ్డిదే..

ప్రజాశక్తి-కోవూరు : తాతలు నాటి నుంచి తమ కుటుంబం జమీందారుగా గుర్తింపు పొంది, పేదలకు ఆస్తులు పంచిన ఘనత, నల్లపరెడ్డికే దక్కిందని ఎంఎల్ఎ ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. కోవూరు లో మంగళవారం జరిగిన గడప గడప కార్యక్రమంలో ఈసందర్భంగా మాట్లాడుతూ,బార్లో, ఇసుక మాఫియాలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో తాను అవినీతికి పాల్పడితే, ఇన్ని ఆస్తులు ఎలా పెరిగాయి, నా ఆస్తులు ఎంత అనే చర్చలో తేల్చు కుందాం చంద్రబాబు అంటూ ప్రసన్న సవాల్ చేశారు. రంగా రెడ్డి జిల్లాలో తన వియ్యంకుడు, కుమారుడు కు లోను పెట్టి ఇల్లు కట్టిస్తుంటే, అవినీతి సొమ్ముతో ప్యాలెస్ నిర్మిస్తున్నవని తమపై విమర్శలు చేయడం సరి కాదన్నారు, నీకు దమ్ముంటే తేల్చు కుందాం అని మండి పడ్డారు. తమ తాతలు ఆస్తులు వేల ఎకరాలు ఉండేదని ఇవన్నీ ప్రజలు కోసం, పోగుట్టుకున్నామే తప్ప, నీచమైన సంస్కృతి మాది కాదని హెచ్చరించారు. ఈరోజు ప్రజల పక్షాన నిలబడి సేవ చేసే కుటుంబం అని అన్నారు. జగన్ సర్కార్ ప్రజలు సంక్షేమం కోసం రాష్ట్ర వ్యాప్తంగా నవరత్నాలు పథకం ద్వారా పలు రకాలు స్కీంలను ప్రభుత్వం ఈరోజుకి 62లక్షల 75వేల మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, పచ్చి పాల రాధా కష్ణా రెడ్డి, జెడ్‌పిటిసి శ్రీలత, ఎంపీపీ పార్వతి, వైస్ ఎంపీపీ శివుని నరసింహులు రెడ్డి, కాటం రెడ్డి దినేష్ రెడ్డి. ఎమ్మెల్యే సోదరులు, రాజేంద్ర కుమార్ రెడ్డి, తనయులు, రజిత్ కుమార్ రెడ్డి, రోహిన్ రెడ్డి, ఎంపిడిఒ శ్రీహరి, పీడీ, సాంబశివరావు, తహశీల్దార్ పద్మజ, కన్వీనర్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

మేకపాటిని కలిసిన ధనుంజయరెడ్డి

ప్రజాశక్తి-ఉదయగిరి : నియోజకవర్గ పరిశీలకులు కొడవలూరి ధనుంజయరెడ్డి మంగళవారం శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖరరెడ్డిని వైసిపి క్యాంప్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వ కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారి ఇరువురు మధ్య నియోజకవర్గంలోని పార్టీ రాజకీయ స్థితిగతులపై చర్చించారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో వైయస్సార్సీపి బలోపేతానికి క్షేత్రస్థాయి కార్యకర్తలు నాయకుల సమన్వయంతో కలిసి పని చేసేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముర్తుజ హుస్సేన్ పాల్గొన్నారు.

మొక్కలు నాటడం అభినందనీయం

ప్రజాశక్తి-కావలి : ముసునూరు అంగన్‌వాడీ కార్యాలయం, గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల డైరెక్టర్, సంయుక్త సేవాసంస్థ గౌరవ సభ్యులైన పి.జానకి రామ్ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల డైరెక్టర్ పి.జానకి రామ్ సంస్థ గౌరవ సభ్యులు ఎం.అజిత్ బాబు స్వచ్ఛంద సేవాసంస్థల గౌరవ సలహాదారులు ఎం.మాలకొండారెడ్డి, అంగన్‌వాడీ ఉద్యోగి పూజల.జయప్రకాష్, గురుకుల బాలికల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొని మొక్కలు నాటారు. ప్రతిఒక్కరూ తమ పుట్టినరోజు నాడు మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. తద్వారా పచ్చదనంతోపాటు పర్యావరణ పరిరక్షణ ఏర్పాటు చేసిన వారవుతామని తెలిపారు.

కోడి పందేలపై ఉక్కుపాదం

ప్రజాశక్తి-విడవలూరు : మండలంలో కోడి పందేల నిర్వహణపై ప్రభుత్వం తీవ్ర ఆంక్షలు విధించినట్లు ఎస్ఐ ఆనందభాస్కర్‌బాబు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కోడి పందేలు నిర్వహించకూడదని ఎన్ని ఆంక్షలు పెట్టినా పందెం రాయుళ్ల పట్టించుకోవడం లేదని తెలిపారు. మండలంలో ఎక్కడో ఒక చోట గుట్టు చప్పుడు కాకుండా పందేలు జరుగుతూనే ఉన్నాయన్నారు. వీటి నివారణ కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. డ్రైవ్‌లో కోడి కత్తులు పట్టుబడే అవకాశం ఉందన్నారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

అధికారులతో ఆర్‌డిఒ సమీక్ష

ప్రజాశక్తి-బిట్రగుంట : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం కావలి ఆర్‌డిఒ శీనానాయక్ మండల రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోగోలు మండలం జక్కపల్లి గూడూరులో జరిగే రీసర్వేపై రైతుల్లో అవగాహన ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించామని తెలిపారు. మండలంలో మిగిలిన గ్రామాల్లో కూడా ఈ సర్వే సజావుగా జరిగేలా రికార్డులను పరిశీలించి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించామన్నారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నాడు-నేడు పనులలో అభియోగాలు రావడంతో పనులలో లోపాలను తెలుసుకోవడం కోసం మంగళవారం కావలి డిప్యూటీ డిఇఒ ఎం.హరిప్రసాద్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు-నేడు పనులు కొంత వెనకబాటులో ఉన్నాయని కొన్ని సమస్యలు తలుకుతున్నాయని వాటిని పరిష్కరించడం కోసం వచ్చానన్నారు. కార్యక్రమంలో ఎపిఒ ఎ.ప్రసాద్, ఉపాధ్యాయులు జనార్ధన్‌రెడ్డి, చౌదరి ఉన్నారు.

నైపుణ్యాల వెలికితీతకు క్రీడలు దోహదం

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : యువతలో ఉన్న అంతర్గత సామర్థ్యాలు నైపుణ్యాలను వెలికి తీసేందుకు క్రీడా పోటీలు దోహదం చేస్తాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎస్ఆర్‌జెడి కళాశాల మైదానంలో గత 15 రోజులుగా నిర్వహించిన మేకపాటి గౌతమ్‌రెడ్డి ఆత్మకూరు ప్రీమియర్ లీగ్‌క్రికెట్ పోటీలు మంగళవారం ముగిశాయి. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి విన్నర్లుగా ఆత్మకూరు సూపర్ కింగ్స్ నిలవగా, రన్నర్స్‌గా చత్రపతి 11 టీముగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కె వి శ్రావణ్ కుమార్ మొదటి బహుమతి ఆర్థిక సహకారం అందించారని బహుమతికి ఇందూరు వంశీకృష్ణారెడ్డి సహకరించాలని ఇతర బహుమతులకు బి.తారక్‌నాథ్‌రెడ్డి, డాక్టర్ జి.ప్రణీత్ పోటీల నిర్వహణకు సహకరించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. శివకుమార్, శ్రీహరి, ఇర్ఫాన్, పర్వేజ్, హరి, సుకుమార్‌లు కార్యక్రమాల నిర్వహణకు సహకరించారు. కార్యక్రమంలో కె.విజయభాస్కర్ రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్‌కు అభినందనలు

ప్రజాశక్తి-కలిగిరి : మండలంలోని పోలంపాడు సచివాలయ పరిధిలోనే పోలంపాడు గ్రామనికి చెందిన పేరం చెంచమ్మ అనే మహిళకు పేరాలసిస్ రావటంతో ఆమెకు ఖమ్మం జిల్లాలో ఓ ప్రయివేట్ హాస్పిటల్‌లో వైద్యం చేయించుకుంటున్నారు. పెన్షన్‌కు అందుబాటులో లేకపోవడంతో ఆ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు తిరుపాలు తన విషయం తెలుసుకుని తమ సొంత నిధులతో వాలంటీర్‌కి కర్రా వెంగళరావు ఆమెకు వైద్య ఖర్చుల నిమిత్తమై పెన్షన్ అందించారు. ఈ విషయమై గ్రామస్తులందరూ వాలంటీర్‌కు అభినందనలు తెలియజేస్తున్నారు.

కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ : పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రి చేయాలన్న దృఢ సంకల్పంతో, ప్రజల ఆశీర్వాదంతో కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం మంగళవారానికి 44వ రోజుకు చేరుకుంది. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పంటవీధి, మంగలివీధి, కరణాల వీధి ప్రాంతాలలో పర్యటించి ప్రతి ఇంటికి జనసేన పార్టీ కరపత్రాలను పంచుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలను తెలియజేస్తూ పవనన్న ప్రజాబాట సాగింది. ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను తెలుసుకొని జనసేన పార్టీ తరపున తన వంతు కృషి చేస్తానని ఆత్మకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్ భరోసానిచ్చారు. కార్యక్రమంలో నాయకులు వంశీ, చంద్ర, నాగరాజు, ఆనంద్, భాను, మల్లికార్జున, వెంకట రమణయ్య, మణి, హజరత్, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

ప్రజాశక్తి-జలదంకి : వైఎస్ఆర్‌సిపి బలోపేతానికి అందరూ కృషి చేయాలని ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పద్మావతి కళ్యాణ మండపంలో సచివాలయం కన్వీనర్లు, గ్రామ వాలంటీర్లతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఉదయగిరి ప్రచార కమిటీ కార్యదర్శి శాంతమ్మ, మండల కన్వీనర్ చేవూరు జనార్దన్ రెడ్డి, సర్పంచులు సతీష్, వెంక రెడ్డి, గుమ్మిడి మార్తమ్మ, మాజీ సర్పంచ్ ఇందిరమ్మ, జెడ్‌పిటిసి శివలెలమ్మ, ఎంపిడిఒ శ్రీధర్‌బాబు, తహశీల్దార్ పద్మావతి పాల్గొన్నారు.

పథకాలన్నింటికీ అర్హతే ప్రమాణికం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

కుల, మత, పార్టీలకతీతంగా అర్హతే ప్రమాణికంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ఆత్మకూరు అర్బన్ పరిధిలో నూతనంగా మంజూరైన 124 పింఛన్లు, రూరల్ పరిధిలో మంజూరైన 145 పింఛన్లను అధికారులు, ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాను ఎన్నికలలో ఇచ్చిన హామిలలో భాగంగా ప్రతి సంవత్సరం పింఛను నగదు పెంచి లబ్ధిదారులకు అందజేస్తున్నారని తెలిపారు. నూతనంగా పింఛను మంజూరైన లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయంగా తాను కొత్తగా వచ్చిన సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి తనకు పెద్దగా అవగాహన లేదని, శాసనసభ్యునిగా ఎన్నికైన అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలకు ముఖ్యమంత్రి అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి పూర్తిగా తెలిసిందన్నారు. ఏ కుటుంబానికి ఏ సంక్షేమ పథకం ఎప్పుడు అమలు అయ్యిందో పూర్తిగా తెలియజేస్తూ సంక్షేమ లబ్ధి కరపత్రాలను అందజేస్తున్నారని, ప్రతి కుటుంబంలో ముఖ్యమంత్రికి దీవెనలు అందుతున్నాయని తెలిపారు. మాజీమంత్రి మేకపాటి గౌతంరెడ్డి నియోజకవర్గంలో చేయాలనుకున్న అభివృద్ధి పనులను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ వస్తున్నట్లు ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి వివరించారు. ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకే ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరంను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే ఎఫ్‌డిఎఫ్ ద్వారా మున్సిపల్ బస్టాండ్ నిర్మాణం శరవేగంగా జరుగుతుందని, అదేవిధంగా పలు పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూంలు ఏర్పాటు చేసిన సాంకేతిక విద్యను విద్యార్థులకు అందించే దిశగా ఎడిఎఫ్ పనులు సాగుతున్నాయని వివరించారు. ఎడిఎఫ్‌కు అనేక మంది పారిశ్రామిక వేత్తలు కూడా సహాయం చేసేందుకు ముందుకొస్తున్నారని పేర్కొన్నారు. జెడ్‌పి బాలికోన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ కరుణకుమారి, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్, వైసిపి పట్టణ కన్వీనర్ అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, సిటకెట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఎస్‌సిసెల్ అధ్యక్షుడు కొండ వెంకటేశ్వర్లు, నోటి వినయ్ కుమార్ రెడ్డి, పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు, సర్పంచులు తదితరులున్నారు.



పింఛన్ అందజేస్తున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

గ్రంథికి సిపిఎం నాయకుల పరామర్శ

ప్రజాశక్తి-కావలి

అనారోగ్య కారణాల వల్ల ప్రస్తుతం ఇంటికే పరిమితమైన మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ ఎఎంసి చైర్మన్, టిడిపి పట్టణ అధ్యక్షులు గ్రంధి యానాది శెట్టిని మంగళవారం ఆయన ఇంటి వద్ద సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య పట్టణ కమిటీ సభ్యులు ఎస్.వెంకయ్య, జి.మధుసూదన్‌రావు, వై.కృష్ణ మోహన్, పి.పెంచల నరసింహంలు కలిసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కొంత సేపు గత, ప్రస్తుత రాజకీయ పరిస్థితులను నెమరు వేసుకున్నారు. అనంతరం ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని యానాదిశెట్టిని కోరారు.



యానాదిశెట్టిని పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

మైపాడు రోడ్డు పనులకు సర్వం సిద్ధం

- జెడ్‌పి వైస్‌చైర్మన్ శ్రీహరికోట జయలక్ష్మి



ప్రజాశక్తి-ఇందుకూరుపేట : కోవూరు ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చొరవతో 6వ మైలు నుండి మైపాడు వరకు రూ.4.93 కోట్ల నిధులతో నూతన రోడ్డు పనులు మొదలుపెట్టినట్లు జెడ్‌పి వైస్ చైర్మన్ శ్రీహరికోట జయలక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం ప్రజాశక్తి దినపత్రికలో వచ్చిన "వాహనదారులకు చుక్కలు చూపిస్తున్న మైపాడు రహదారి" వార్తకు ఆమె స్పందించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ 4.93 కోట్ల రూపాయలతో 6వ మైలు నుండి మైపాడు వరకు రోడ్లు పనులకు టెండర్లు పూర్తయ్యాయని, అందులో కోటి రూపాయలతో మైపాడులో కొంతమేర రోడ్డు పనులు మొదలుపెట్టి పూర్తి కావస్తున్నాయని, త్వరలోనే మైపాడు నుండి మిగతా రోడ్డు బీటి లేయర్ పనులు మొదలవుతాయని తెలిపారు. వరుస తుపాన్లతో రోడ్లు సరిగా ఎండకా, మెటీరియల్ మొత్తం తడిసిపోవడంతో పనులలో జాప్యం జరుగుతుందన్నారు. రోడ్డు పనులకు సంబంధించిన అన్ని రకాల ఎక్విప్‌మెంట్ నెల్లూరులోని బ్యాచీంగ్ ప్లాంట్లో సిద్ధంగా ఉన్నాయన్నారు. వీలైనంత తొందరలోనే బీటీ లేయర్ పనులు మొదలు పెట్టి రోడ్డును పూర్తి చేస్తామన్నారు.

రెండోరోజూ గడపగడపకు మన ప్రభుత్వం


ప్రజాశక్తి-మర్రిపాడు



మండలంలోని కంపసముద్రంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి నిర్వహించారు. ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందచేశారు. ఒక్కొక్క కుటుంబానికి ఏయే పథకం ద్వారా ఎంతమేర లబ్ధి చేకూరిందో వివరిస్తూ ప్రజల ఆశీస్సులు, దీవెనలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అందించాలని కోరారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుంటున్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ అమరారెడ్డి బూదవాడ వైసిపి నాయకులు ప్రతాప్‌రెడ్డి, మల్లవరపు మోహన్ రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్‌లు, మండల అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-వరికుంటపాడు



మండల విద్యాశాఖ అధికారి షేక్ షావుద్దీన్, వరికుంటపాడు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసులురెడ్డి మంగళవారం ఎంఇఒ కార్యాలయంలో యుటిఎఫ్ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఇఒకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్ వి నారాయణ, రాధాకృష్ణ, నేతలు సుబ్బారావు, రావిళ్ల నాగార్జున, షేక్ కరిముల్లా, డి.వెంకటేశ్వరరావు, దామోదర్‌రావు, హరిచంద్ర ప్రసాద్, వెంకటసుబ్బయ్య, వెంకటేశ్వర్లు, సుబ్రహ్మణ్యం, రాజేశ్వరరావు, రాజేంద్ర, రావూఫ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల విద్యా వనరుల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్, డైరీలను మండల విద్యాశాఖ అధికారి మాలకొండరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు మోహన్‌ప్రసాద్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఖాజా రసూల్, సుధాకర్, సీనియర్ నాయకులు సుబ్బరాయుడు, గుట్టపల్లి ప్రసాద్, తదితరులున్నారు.

ఎపి ఎన్‌జిఒ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి : ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ కావలి తాలూకా ప్రెసిడెంట్ ఎస్.శివకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం క్యాలెండర్‌ను ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్‌జిఒ సభ్యులందరికీ ఎంఎల్ఎ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్‌జిఒస్ గౌరవ అధ్యక్షులు డి.సుధీర్ నాయుడు, పట్టణ అధ్యక్షులు కె.శివకుమార్, ఎఎంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కనుమర్లపూడి వెంకట నారాయణ, కేతిరెడ్డి జగదీష్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ నర్సారెడ్డి, సెక్రటరీ నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ అశోక్, ఉమా శంకర్, ట్రెజరర్ వీరయ్య, మహిళా కార్యదర్శులు మమత, ప్రమీల, ప్రశాంతి, రాణి, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది అరుణ్, చైతన్య, నీలిమ, శ్రీవిద్య, ఉద్యోగులు పాల్గొన్నారు.

నిందితులపై కేసులు నమోదు చేయరా..

- డిఎస్‌పిని ప్రశ్నించిన టిడిపి నేతలు

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గంలో దళితులపై జరుగుతున్న అన్యాయాల గురించి కావలి డిఎస్‌పి కార్యాలయంలో మంగళవారం డిఎస్‌పి వెంకట రమణను మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ ఎంఎల్‌సి జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు, మాజీ మంత్రి పరసా రత్నం, మాజీ ఎంఎల్ఎ పాశం సునీల్‌కుమార్, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు జెన్ని రమణయ్య, మలిశెట్టి వెంకటేశ్వర్లు కలసి ప్రశ్నించారు. దగదర్తి మండలం, ఉలవపాడు పెట్రోల్ బంకు వద్ద జరిగిన సంఘటన అందరికీ తెలుసని, తేజపై దాడి చేసిన వారిపై ఎందుకు 307 కేసు నమోదు చేసి, అరెస్టు చేయలేదని టిడిపి నేతలు ప్రశ్నించారు. అదేవిధంగా కడనూతల గ్రామానికి చెందిన పైడి హర్ష చెన్నయ్‌లోని అపోలో హాస్పటల్లో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడని, అతని ఆత్మహత్యా యత్నానికి గురిచేసిన వారిపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు చేపట్టలేదని ప్రశ్నించారు. ఇలా ఎంతమంది దళితులను పొట్టనపెట్టుకుంటారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి కారకులైన వారిపై కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.



డి.ఎస్.పి. వెంకటరమణతో మాట్లాడుతున్న టిడిపి నేతలు

అల్లూరులో పోలేరమ్మకు పూజలు

ప్రజాశక్తి-అల్లూరు

గంగమ్మ, కలుగోళమ్మ, పోలేరమ్మ ముగ్గురు అమ్మవార్ల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కన్నుల పండువగా పోలేరమ్మకు భక్తులు సద్ది తీసుకువెళ్లారు. ఊరు పెద్దల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ప్రతియేటా ఘనంగా ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. సాంప్రదాయ దుస్తులలో మహిళలు పాల్గొని సద్ది నివేదన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. బిసికాలనీ వద్ద పోలేరమ్మ చెట్టుకు పూజలు అనంతరం గంగమ్మ, కలగోళమ్మ, మహాలక్ష్మమ్మలకు ముందుగా సద్ది సమర్పించారు. అల్లూరు మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి సతీమణి శివప్రియ ఆధ్వర్యంలో 1001 కుండలతో అమ్మవారికి సద్దిని తీసుకువెళ్లి పోలేరమ్మ ఆలయం వద్ద భక్తులకు పంచిపెట్టారు. ఉత్సవాల్లో భాగంగా మేళ తాళాలు, తప్పెట్లతో పండుగ వాతావరణం నెలకొంది. ముగ్గురు అమ్మవార్లకు ఉత్సవాలు నిర్వహించే నేపథ్యంలో మాజీ ఎంఎల్ఎ సమక్షంలో వేకువజాము నుండి సాంప్రదాయ ప్రకారం పెదకాపు, పెదగొల్ల, పెద మాదిగ తదితరులతో కలసి ముందుగా మాతమ్మకు ప్రత్యేక పూజలు, కుమ్మరి సాంప్రదాయ ప్రకారం అఖండ ప్రతిష్ట, బైనాడి ఆచారాలు, కొమ్ము తదితర ఆచారాలతో ఉత్సవానికి శ్రీకారం చుట్టడంతో సంబరాలను తిలకించేందుకు భారీ సంఖ్యలో ప్రజలు చేరుకున్నారు. భక్తిశ్రద్ధలతో ఆలయం వద్ద మహిళలు పొంగళ్లను ఏర్పాటు చేసి భక్తి పారవశ్యాన్ని చాటుకున్నారు. ఊరు పోలేరమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆలయాన్ని పూలతో అందంగా ముస్తాబు చేయగా అనేకమంది అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులందరూ కలిసి పోతరాజుకు ప్రత్యేక పూజలు చేపట్టారు. పోలేరమ్మను దర్శించుకునేందుకు ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. కోలాటం, కులుకు భజన, భక్తులను అలరించేందుకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.



పోలేరమ్మకు సద్దిని తీసుకు వెళుతున్న మహిళలు



పోలేరమ్మ సేవలో ఎంఎల్ఎ రామిరెడ్డి

ప్రజాశక్తి-అల్లూరు

గంగమ్మ, కలుగోళమ్మ, పోలేరమ్మ ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పోలేరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం కలుగోళమ్మ, గంగమ్మ దేవాలయాలకు విచ్చేసి అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊరు పెద్దల ఆహ్వానం మేరకు ఇక్కడకు విచ్చేసినట్లు తెలియజేశారు. ఉత్సవాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా దిగ్విజయంగా జరగాలని ఆకాంక్షించారు. ప్రతేడాది అత్యంత వైభవంగా గ్రామస్తులందరి కలిసి ముగ్గురు అమ్మవార్లకు ఉత్సవాలు చేపట్టడం ఆనవాయితీగా వస్తున్న ఆచారమన్నారు. ఈ సందర్భంగా కావలి మాజీ ఎఎంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ ముగ్గురు అమ్మవార్లను దర్శించుకోవడం శుభపరిణామమన్నారు. నూతన సంవత్సరంలో అందరూ సంతోషంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు సామంతుల సురేష్ రెడ్డి, కోడూరు సాధక్ కుమార్ రెడ్డి, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, మేడా కృష్ణారెడ్డి, షేక్ ఉస్మాన్‌షరీఫ్, తదితరులున్నారు.

8న 'కాకర్ల ట్రస్ట్' ప్రారంభం

ప్రజాశక్తి- సీతారామపురం



కాకర్ల చారిట్రబుల్ ట్రస్ట్ 8వ తేదీన వింజమూరు లో ప్రారంభిస్తున్నట్లు ట్రస్ట్ అధినేత, ఉదయగిరి నియోజక వర్గానికి చెందిన ఎన్ఆర్ఐ కాకర్ల సురేష్ మంగళవారం తెలియజేశారు. ట్రస్ట్ ప్రారంభం సందర్భంగా గుండె, ఎముకలు, నరాలు, దంతాలు, నేత్రాలు, గర్భకోశ మొదలగు వ్యాధులకు పేరుపొందిన వైద్యులతో ఉచిత వైద్యం, పలు వైద్య పరీక్షలు జరుగుతాయని, ఉచితంగా మందుల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా యువతకు మహిళలకు ఉపాధి కల్పించడానికి టైలరింగ్, కారు డ్రైవింగ్, బ్యూటీషియన్ కోర్సులు ఉచితంగా నేర్పిస్తామని, శిక్షణ సమయంలో ఉచితంగా భోజన వసతి కల్పించబడుతుందన్నారు. నిరుపేద రైతులకు దశలవారీగా వ్యవసాయ సామాగ్రి కూడా పంపిణీ చేస్తారన్నారు. తమ ట్రస్టు ద్వారా చేయబోయే సేవా కార్యక్రమాల లబ్ధి పొందడానికి ట్రస్టులో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

టాలెంట్ టెస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-వింజమూరు

ప్రయివేట్ పాఠశాల విద్యార్థులకు జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 4న నిర్వహించే టాలెంట్ టెస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలని అపుస్మ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు ఎం.సుబ్బారెడ్డి పేర్కొన్నారు. వింజమూరులో మంగళవారం మనోహర్ రెడ్డి మెమోరియల్ టాలెంట్ టెస్ట్ ఎగ్జామ్ కరపత్రాన్ని అపుస్మా నేతలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన మహానోహర్ రెడ్డి జ్ఞాపకార్థం ఫిబ్రవరి 4న అపూస్మా ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామన్నారు. ముందుగా పాఠశాల స్థాయిలో, ఉదయగిరి నియోజకవర్గం స్థాయిలో పోటీలు నిర్వహించి ప్రతిభ చాటున విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో అపుస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమణారెడ్డి, ఉదయగిరి నియోజకవర్గం అధ్యక్షులు కె.వి రత్నం, గౌరవ అధ్యక్షులు మద్దూర్ గోపాల్ రెడ్డి, అపుస్మా నియోజకవర్గ నాయకులు జి శ్రీనివాసరావు, పోల్ అంకిరెడ్డి, లక్ష్మిరెడ్డి తదితరులున్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలో 4వ తేదీ నుండి 10వ తేదీ వరకు 1వ నుండి 10వ తరగతి విద్యార్థులకు మొదటి సంగ్రహణాత్మక పరీక్షలు నిర్వహించాలని ఎంఇఒ మస్తాన్ వలి తెలిపారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో విడుదల చేస్తూ జిల్లా కామన్ పరీక్షల బోర్డు ద్వారా అందజేయబడిన ప్రశ్నా పత్రాలు మాత్రమే ఉపయోగించి పరీక్షలు నిర్వహించాలన్నారు. పరీక్షలు ముగిసిన మరుసటి రోజున జవాబు పత్రాలను ఆయా సబ్జెక్ట్ ఉపాధ్యాయులు మూల్యాంకనం చేయాలన్నారు.



వింజమూరులో కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

మద్యంషాపు ఎదుట ఆందోళన

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని చినమాచనూరులో ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణాన్ని తరలించాలని ఎంపిటిసి ఆధ్వర్యంలో మంగళవారం షాపు ఎదుట గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. గ్రామం మధ్యలో దుకాణం ఏర్పాటుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నామన్నారు. పాఠశాలకు, బస్టాండ్ సెంటర్‌కు దగ్గరలో ఉండడం వల్ల మద్యం ప్రియుల నుండి పిల్లలకు ఎటువంటి సమస్యలు తలెత్తుతాయోనని భయాందోళన చెందుతున్నామన్నారు. బస్టాండ్ దగ్గరగా ఉండడంతో మందుబాబులు పూటుగా మద్యం సేవించి రోడ్డుపై పడడంతో ప్రమాధాలు జరిగే అవకాశం ఉందన్నారు. అధికారులు వెంటనే స్పందించి వైన్‌షాపును గ్రామానికి దూరంగా ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.

పాదాచారులను ఢీకొట్టిన బైక్

- అన్నదమ్ములతో సహా ముగ్గురికి తీవ్ర గాయాలు
- చికిత్స పొందుతూ అన్న మృతి

ప్రజాశక్తి-కొడవలూరు : అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకొంది. రోడ్డు దాటుతున్న పాదాచారులను శరవేగంగా వచ్చిన పల్సర్ బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అన్నదమ్ములైన పాదాచారులిద్దరూ తీవ్రంగా గాయపడడంతోపాటు మోటార్ సైక్లిస్ట్ కూడా తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన మండలంలోని నాయుడుపాలెం వద్ద జాతీయ రహదారిపై సోమవారం రాత్రి 11.30 గంటల ప్రాంతంలో చోటుచేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. బిట్రగుంటకు చెందిన గుర్రంకొండ మాల్యాద్రి (50) ఆయన తమ్ముడు రఘులు కారులో నెల్లూరుకు బయలుదేరారు. మార్గమధ్యలో నాయుడుపాలెం వద్ద కారు అపుకొని ఇక్కడ హైవేకు పడమర వైపున్న అశోక్ నగర్ లోని బంధువుల ఇంటికి వెళ్లి వారిని పలుకరించారు. కొద్ది సేపటి తరువాత కారు వద్దకు వెళ్లేందుకు అన్నదమ్ములిద్దరూ రోడ్డు దాటుతుండగా, నెల్లూరు వైపు నుంచి అతివేగంగా వచ్చిన పల్సర్ బైక్ ఇద్దర్నీ ఢీకొట్టింది. దీంతో అన్నదమ్ములిద్దరూ రోడ్డుపై పడిపోవడంతోపాటు బైక్ నడుపుతున్న గణపతి కూడా పడిపోయారు. ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న స్థానిక ఎస్ఐ జి సుబ్బారావు ఘటన స్థలానికి చేరుకొని 108 సాయంతో తీవ్రంగా గాయపడ్డ అన్నదమ్ములిద్దర్నీ నెల్లూరులోని మెడికవర్ ఆసుపత్రిలో చేర్చారు. గాయపడ్డ నెల్లూరుకు చెందిన మోటార్ సైక్లిస్ట్ గణపతిని నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. మెడికవర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మాల్యాద్రి (50)మంగళవారం ఉదయం మతి చెందారు. మతుని తమ్ముడు రఘు మాత్రం అక్కడే చికిత్స పొందుతున్నారు. నెల్లూరుకు చెందిన గణపతి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడి చికిత్స పొందుతున్న వారికి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపినట్లు ఎస్ఐ తెలిపారు.


సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం అల్లిమడుగు పంచాయతీ కడనూతల ప్రాథమిక పాఠశాలలో రామిశెట్టి వెంకటసుబ్బారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ట్రస్ట్ నిర్వాకరాలు మెతుకు రాజేశ్వరీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 11వ దశాబ్దంలో మహిళా విద్య, సాధికారతలో కీలకపాత్ర పోషించిన ప్రముఖ భారతీయ సంఘ సంస్కర్త విద్యా వ్యవస్థ కవయిత్రి అని, ఆ కాలంలో సావిత్రిబాయి తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి బీడేవాడలో పూణేలో మొదటి బాలిక పాఠశాలలను స్థాపించిన ఘనత సాధించిందన్నారు. సావిత్రిబాయి జయింతి పురస్కరించుకుని ప్రధానోపాధ్యాయ వనజ కుమారి, సహోపాధ్యాయిని గీతలను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మెతుకు.రమేష్ బాబు, సామాజిక కార్యకర్త పద్మ, షకీల్, విద్యార్థులు తదితరులున్నారు.

ప్రజాశక్తి-జలదంకి : సామిత్రి భాయి పూలే 192వ జయంతి సందర్భంగా గట్టుపల్లి గ్రామంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఆమె చిత్రపటానికి ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయురాలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : చదువుల తల్లి, సామాజిక ఉద్యమకారిని, భారతదేశ తొలి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత దేశంలో పేద బడుగు బలహీన వర్గాలకు, మహిళలకు ఎన్నో కష్టాలను అవమానాలను జయించి విద్యను అందించి నేటి మహిళల స్థితికి గొప్ప ఔన్నత్యం తెచ్చారని కొనియాడారు. అనంతరం మండలంలోని మహిళా అధికారులను, ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మహనీయుల విగ్రహ సముదాయ నిర్మాణ కమిటీ కన్వీనర్ డాక్టర్ కలివెల ఎలిషా కుమార్, అధ్యక్షులు నేలటూరి జాషువా, సీతారామపురం సర్పంచి కొడవటికంటి భాగ్యమ్మ, అయ్యవారిపల్లి సర్పంచ్ దుర్గయ్య యాదవ్, డిఆర్‌డిఎ ఎపిఎం సుధాకర్ రావు, ఇఒపిఆర్‌డి భార్గవి, ఇన్‌ఛార్జి తహశీల్దారు షాజీయా, డాక్టర్ స్వప్న, ఎపిఒ సుహాసిని, తదితరులు పాల్గొన్నారు.



కావలిలో...

ప్రజాశక్తి-కావలి : సంఘసంస్కర్త, మహిళా వైతాళికురాలు, సావిత్రి బాయి పూలే జయంతి మంగళవారం డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో సంకులవారి తోటలోని అంగనవాడీల సముదాయంలో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ మనోహర్ రెడ్డి, డైరెక్టర్, కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, మహిళా సంక్షేమ అధికారులు సుప్రియ, సౌమ్య, అంగన్‌వాడీ టీచర్లు రుక్మిణీ, రాజేశ్వరి, పద్మావతి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.